# GOVERNMENT DEGREE COLLEGE
# KUPPAM



Dr .J .Lakshmi Narayana , Principal

## NEWS LETTER - APRIL -2022

| S.No. | Date | Title of the Activity |
|---|---|---|
| 1 | 01-04-2022 | Ugadi Celebrations |
| 2 | 05-04-2022 | Jagajeevanrao jayanthi |
| 3 | 07-04-2022 | World Health Day |
| 4 | 12-04-2022 | Jyothirao pule Jayanthi |
| 5 | 13-04-2022 | Dr. B. R. Ambedkar Jayanthi celebrations |
| 6 | 20-04-2022 | SVU Results celebrations |
| 7 | 21-04-2022 | Health and Motivation Training |
| 8 | 22-04-2022 | World Earth Day |
| 9 | 23-04-2022 | English language day |
| 10 | 28-04-2022 | Recent trends on Rayalaseema Novel |
| 11 | 30-04-2022 | Awareness on “RTI ” Act |

Scanned with CamScanner

Department of Telugu conducted Ugadi celebrations on 01-04-2022 , on this occasion our Principal **Dr.J.Lakshminarayana** explained the importance of this day .He told that we Should remembered the traditional festivals. In this programme our college Vice principal Sri.B.Ramsubbareddy Telugu Department Incharge Dr .P.Nagaraju and staff , students are participated actively and make this Programme Grand success.

ఆంధ్రనాడు శనివారం 02, ఏప్రిల్ 2022

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉగాది సంబరాలు

**కుప్పం-ఆంధ్రనాడు,ఏప్రిల్ 1:**స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుభకృత నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జింక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ....సృష్టి పుట్టుక నుండి నేటి వరకు మన సంస్కృతీ సాంప్రదాయాలు ఏ రీతిగా ఉన్నాయి వాటి గొప్పదనం గురించి, తెలుగు సంవత్సరాల విశిష్టత గురించి బహు చక్కగా వివరించారు .అలాగే తెలుగు విభాగాధిపతి డా. పొదిలి నాగరాజు మాట్లాడుతూ మానవ సమాజంలో నేడు సంస్కృతీ సంప్రదాయాలు అడుగంటి పోతున్నాయని ఆవేదన చెందుతూ, మనకు సంస్కృతిని సాంప్రదాయాన్ని నేర్పించే



పండుగల గూర్చి తెలుసుకోలేక పోతే భారతీయ సంస్కృతిని నాశనం చేయడమేనని తెలుపుతూ నేటి విద్యార్థుల పాత్ర సమాజంలో ఏమేరకు ఉంటుందని తెలిపే పండుగలు అని వాటి పరమార్థాన్ని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా పంచాంగ శ్రవణం, కవితల పోటీలు, సంప్రదాయ వస్త్ర ధారణ పోటీలు నిర్వహించి విద్యార్థులకు సరి కొత్త ఉత్సాహాన్ని కలిగించారు. ఈ కార్య క్రమంలో డా.సి. రాజ్యలక్ష్మి, ఎన్.ఎస్.ఎస్. ఆఫీసర్ నారాయణ మూర్తి, డా.నరేష్ కుమార్,డా. మల్లికార్జునరావు, నాగరాజు, గణేష్, అధ్యాపక అధ్యాపకేతర బృందం , విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

Scanned with CamScanner

# Department of Political Science

ABN ఆంధ్రజ్యోతి

## కులరహిత సమాజం కోసం పాటుపడాలి



జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

కుప్పం, ఏప్రిల్ 4: కులరహిత సమాజంకోసం విద్యార్థులు పాటుపడాలని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జె.లక్ష్మీనారాయణ అన్నారు. కళాశాలలో సోమవారం ముందస్తు బాబూ జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ బి.రామసుబ్బా రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులందరూ విద్యార్థి దశలోనే కులతత్వ భావాలు త్యజించి సమానత్వ భావనను అలవరచుకోవాలన్నారు. అధ్యాపకులు డాక్టర్ సి.రాజ్యలక్ష్మి, డాక్టర్ పి.నాగరాజు, డాక్టర్ శైలజ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.నారాయణమూర్తి, వెంకటాచలం, వినోద, గుణశేఖర్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కుల రహిత సమాజాన్ని స్థాపిద్దాం

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నాడు డా. బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా"జె. లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ యొక్క జీవితం విద్యార్థులకు ఆదర్శప్రాయమని అతని ఆశయసాధనకు కృషి చేయాలని, కుల రహిత సమాజాన్ని స్థాపించి సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి. రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే కులతత్వం భావాలను వదిలి, సమానత్వ భావనను పెంపొందించుకోవాలని ఈ విషయాలన్నిటినీ విద్యార్థులు ఎప్పుడైతే గుర్తు పెట్టుకొని దాన్ని అవలంబిస్తారు అప్పుడు కుల రహిత సమాజాన్ని స్థాపించ వచ్చానీ ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఆంగ్ల విభాగాధిపతి డా "సి. రాజలక్ష్మి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ తెలుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఏ, తెలుగు శాఖ అధిపతి డా"పి. నాగరాజు, వృక్షశాస్త్ర అధిపతి డా" శైలజ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి. నారాయణ మూర్తి, వెంకటాచలం, వినోద్, గుణశేఖర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

Scanned with CamScanner


# చేయి చేయి కలుపుదాం బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలను కాపాడుదాం

స్వర్ణ సాగరం, గుడుపల్లి:

గుడుపల్లి మండలం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నాడు బాబు జగజ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు మాట్లాడుతూ చేయి చేయి కలపండి బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలను కాపాడండి అంటూ పిలుపునిచ్చారు. అలాగే బాబు జగజ్జీవన్ రామ్ కుల రహిత సమాజ స్థాపనకు చేసిన కృషిని గురించి తెలియజేశారు. అలాగే బాబు జగజ్జీవన్ రామ్ జీవనశైలి యువతకు ఆదర్శం కావాలని వారు సూచించారు. అలాగే విద్యార్థులు విద్యార్థి దశ నుండే సమానత్వం భావన పెంచుకోవాలని మానవత్వంతో జీవించాలని అప్పుడే కుల రహిత సమాజ స్థాపన సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి. రామసుబ్బారెడ్డి, కె. రాజలక్ష్మి, వి. నారాయణ మూర్తి, వెంకటాచలం, వినోద్, గుణశేఖర్, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



Scanned with CamScanner




Scanned with CamScanner







Scanned with CamScanner

# రంధి రాహిత్యం

12-04-2022
మంగళవారం

## సమాజాన్ని మార్చే శక్తి సాహిత్యానికి మాత్రమే ఉంది

### సామాజిక న్యాయం విద్య లోనే సాధ్యం.



సమాజంలో ఉన్న సాంఘిక, మతపరమైన అసమానతలను విద్య ద్వారానే మార్చవచ్చు అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల(కుప్పం) ప్రిన్సిపల్ డాక్టర్ జింక లక్ష్మీ నారాయణ గారు తెలిపారు .ఈరోజు మహాత్మ జ్యోతిరావు పూలే 196 వ జయంతిని కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్ష , శ్రీల అసమానత్వం, బాల్య వివాహం, మొదలైన సాంఘిక దురాచారాలను ఆపడానికి కృషిచేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని తెలియజేశారు .



కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రామ సుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ సాంఘిక సంస్కారాలను జ్యోతిరావు పూలే ప్రారంభించిన విధానాన్ని తెలియజేశారు .అదేవిధంగా BA డిపార్ట్మెంట్ ఇంచార్జ్ డా : పొదిలి నాగరాజు గారు మాట్లాడుతూ భారతదేశంలో మనుధర్మ శాస్త్రానికి, వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే చేసిన పోరాటాన్ని తెలియజేశారు .



NSS ఆఫీసర్ డాక్టర్ నారాయణ మూర్తి గారు మాట్లాడుతూ భారతదేశంలోని సాంఘిక పునరుజ్జీవన ఉద్యమం ఎలా ప్రారంభమైందో , దాని వల్ల సమాజంలో ఎలాంటి మార్పులు సంబంధించాయో తెలియజేశారు .

**Jyothiraopule Birthday Celebrations**

Scanned with CamScanner

మంగళవారం
12, ఏప్రిల్ 2022



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న అధ్యాపకులు

# విద్య తోనే సామాజిక న్యాయం సాధ్యం

**గుడుపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నాడు మహాత్మ జ్యోతిరావు పూలే 196 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జింక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సమాజంలో ఉన్న సాంఘిక, మతపరమైన అసమానతలను విద్య ద్వారా మార్చవచ్చు అని అంటరానితనం, కుల వివక్ష, స్త్రీ అసమానత్వం, బాల్య వివాహాలు మొదలగు సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని తెలియజేశారు. అదేవిధంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ సాంఘిక సంస్కరణద్యమాన్ని జ్యోతిరావు పూలే ప్రారంభించిన విధానాన్ని తెలియజేశారు. అదేవిధంగా బి. ఎ. డిపార్ట్మెంట్ ఇంచార్జ్ పొదిలి నాగరాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలో మనుధర్మ శాస్త్రాన్ని కి వ్యతిరేకంగా, జ్యోతిరావు పూలే జీవన పోరాటాన్ని తెలియజేశారు. భారత దేశంలో సాంఘిక పునరుజ్జీవన ఉద్యమం ఎలా ప్రారంభమైనది. దాని వల్ల సమాజంలో ఎలాంటి మార్పులు సంభవించాయో, విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నారాయణ మూర్తి, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు గుణశేఖర్, చరిత్ర శాఖ అధిపతి వెంకటాచలం, అర్థశాస్త్రం అధ్యాపకులు కుమారి వినోద, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

Scanned with CamScanner

# ఘనంగా జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు

స్వర్ణ సాగరం గుడిపల్లి:



సమాజంలో వున్న సాంఘిక, మతపరమైన అసమానతలను విద్యార్థుల ద్వారానే మార్చవచ్చు అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే 196 వ జయంతి ని కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్ష, స్త్రీ అసమానత్వం , బాల్య వివాహం మొదలగున సాంఘిక దూర భారాలను కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని తెలియజేశారు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ సాంఘిక సంస్కారాన్ని జ్యోతిబా పూలే ప్రారంభించిన విధానాన్ని తెలియజేశారు, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ భారతదేశంలో సాన్విక పునరుజ్జీవన ఉద్యమం ఎలా ప్రారంభించడం అయినది దానివల్ల సమాజంలో ఎలాంటి మార్పులు సంభవించాయి తెలియజేశారు ఈ కార్యక్రమానికి రాజనీతి శాస్త్రం అధ్యాపకులు గుణశేఖర్ చంద్రశేఖర్ అధిపతి వెంకటాచలం అర్థ శాస్త్ర అధ్యాపకులు కుమారి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

**Department of Political science conducted jyothiraopule jayanthi on 12.04.2022. in this programme our principal Dr.J.Lakshminarayana Explained how jyothoraopule work towards the eradication of untochability and the caste system and for his efforts in educating women,in this progrmamme college staff and students actively participated.**

Scanned with CamScanner

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఘనంగా అంబేద్కర్ జయంతి




**స్వర్ణ సాగరం, గుడుపల్లి:**

గుడిపల్లి మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు గురువారం నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ద్రావిడ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు డాక్టర్ పెంచలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప రాజనీతి శాస్త్రజ్ఞుడు ఆయన జీవితం మానవాళికి ఆదర్శంగా నిలుస్తోంది అని కొనియాడారు. అలాగే సమాజంలో అంటరానితనాన్ని నిర్మూలించడానికి ఆయన చేసిన కృషి ఎనలేనిది బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతగానో పాటుపడ్డారని తెలియజేశారు. అలాగే స్వతంత్ర భారతావనికి రాజ్యాంగాన్ని రచించి భవిష్యత్ తరాలకు దిశానిర్దేశం చూపిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. భారతీయుడిగా పుట్టిన ప్రతి ఒక్కరూ ఆయన జీవిత చరిత్ర గురించి తెలుసుకోవాలని ఆయనను ఆదర్శంగా తీసుకుని జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థి విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ పోటీలు నిర్వహించే మంచి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీ నారాయణ, అధ్యాపకులు సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

Scanned with CamScanner

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కుప్పం.

రంధి రాహిత్యం

శుక్రవారం
15 ఏప్రిల్

సమాజాన్ని మార్చే శక్తి సాహిత్యంకి మాత్రమే ఉంది

## మన కళాశాల

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు






స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం నందు భారతరాజ్యాంగ నిర్మాత డా॥ బి. ఆర్ అంబేడ్కర్ 132 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జింకా లక్ష్మీ నారాయణ గారు తెలిపారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతు అంబేడ్కర్ మనదేశంలో పుట్టడం మనందరి అదృష్టమని , వెనుకబడిన దళిత వర్గాల అభ్యున్నతికి కృషిచేసి చరిత్రలో నిలిచి పోయిన అంబేడ్కర్ జీవితం మనందరికి మార్గదర్శకమని కొనియాడారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ద్రావిడ విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు డా॥ ఎస్. పెంచలయ్య గారు మాట్లాడుతూ అంబేడ్కర్ గొప్ప రాజనీతి శాస్త్రజ్ఞుడు , గొప్ప న్యాయవాది అని కీర్తిస్తూ , తన మేధాశక్తితో భారతదేశ పరిపాలనకు అవసరమైన రాజ్యాంగాన్ని రచించారని తెలియజేశారు . అలాగే మరొక్క విశిష్ట అతిథి , కీలకోపన్యాసకులు శ్రీ . పి . బాలకృష్ణమూర్తిగారు మాట్లాడుతూ అంబేడ్కర్ గారి జీవిత విశేషాలు ఈ నాటి సమాజానికి ఎంతో అవసరమని , స్ఫూర్తి దాయకమని తెలిపారు . ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన , వక్తృత్వ , క్విజ్ పోటీలను నిర్వహించి , వారికి బహుమతులను ప్రదానం చేసి , నూతన ఉత్సాహాన్ని కల్పించడం జరిగింది . ఈ సమావేశంలో అధ్యాపకులు ,అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

FOR CHANGE అన్న పేరుతో ఆంధ్ర దినపత్రిక లభ్యంగా ఉన్నది.

Scanned with CamScanner

# S.V.University Degree Semester Results Celebrations

**Our college all groups students are got hightest grade points in various groups principal congratulated to students .**

## డిగ్రీ ఫలితాల్లో ప్రతిభ



**విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ**

కుప్పం: ఎస్వీ యూనివర్సిటీ డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. బీఎస్సీ కంప్యూటర్ విభాగంలో మోహన్ 9, వందన 8.5, మౌనిక 8.2, రేఖ 8.2 పాయింట్లు, బీకాం కంప్యూటర్స్‌లో తరుణ్‌కుమార్ 8.7, మోహన్ 8.9, శిల్ప 8.5, ఉత్తమ ఫలితాలు సాధించినట్లు చెప్పారు. బీఎస్సీ హార్టికల్చర్, పారామెడికల్ విభాగాల్లో 85 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆయన అభినందించారు.

సాక్షి Wed, 20 April 2022
https://epaper.sakshi.c

Scanned with CamScanner




World Health day conducted on 07.04.2022 collaboration with PES medical college , Kuppam




Scanned with CamScanner

WORLD EARTH DAY 22.04.2022





Scanned with CamScanner

ABN ఆంధ్రజ్యోతి

# ఆంగ్ల సాహిత్య పఠనం ఆవశ్యకం



ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ

కుప్పం, ఏప్రిల్ 25: మాతృభాషతోపాటు ఆంగ్ల సాహిత్య పఠనం కూడా ఆవశ్యకమేనని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జె.లక్ష్మీనారాయణ అన్నారు. కళాశాలలో సోమవారం ఆంగ్ల భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విలియం షేక్స్పియర్‌తోపాటు ఇతర ఆంగ్ల సాహిత్యవేత్తల సాహిత్యాన్ని క్లుప్తంగా వివరించారు. ఆ భాషా సాహిత్యానికి వారు చేసిన సేవలను కొనియాడారు. వైస్ ప్రిన్సిపాల్ వి.రామసుబ్బారెడ్డి, ఆంగ్ల భాషాధ్యాపకులు సి.రాజ్యలక్ష్మి, వి.నారాయణమూర్తి విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






Department of Telugu conducted literary forum " Recent Trends In Rayalaseema Novel"collaboration with Sahithya Academy ,New Delhi on 28.04.2022 .our principal Dr.J.Lakshminarayana explained recent trends in Rayalaseema Novels and Dr.P.Nagaraju,Dr.P.Sunil ,Dr.P.Sailamma,Sri.P.Balaji are presented papers ,in this programme college staff and students are active participated




Scanned with CamScanner

ABN ఆంధ్రజ్యోతి

## స.హ. చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం

కుప్పం, ఏప్రిల్ 30: సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని, అవినీతి నిర్మూలనకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.లక్ష్మీనారాయణ అన్నారు. ఈ కళాశాల రాజ నీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో శనివారం సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకుని ఎటువంటి సమాచారాన్నైనా ప్రభుత్వ విభాగాలనుంచి రాబట్టుకోవచ్చన్నారు. వైస్ ప్రిన్సిపాల్ రామసుబ్బారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**Department of Political Science with IQAC conducted awareness programme on RTI Act-2005 on 30.04.2022 our principal Dr.J.Lakshminarayana explained RTI Act rule and regulations and K.V.Prasad leading lawyer told how to put RTI application and explained law sections ,in this programme RTI secretary chalapathi and member , our college staff and students are actively participated.**

Scanned with CamScanner

# సమాచార హక్కు చట్టం గురించి తెలుసుకోండి అవినీతిని నిర్మూలించండి



**స్వర్ణ సాగరం, గుడుపల్లి:** గుడుపల్లి మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు శనివారం రోజు మధ్యాహ్నం సమాచార హక్కు చట్టం అవర్నెస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ అధ్యక్షతన సహకార చట్టం గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు అధ్యక్షుడు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సామాన్యుల చేతిలో ఉన్న బ్రహ్మాస్త్రమని తెలిపారు. ఈ చట్టంపై ప్రతి భారతీయుడు అవగాహన కలిగి ఉండాలని తద్వారా అవినీతి లేని సమ సమాజ నిర్మాణం జరుగుతుందని అన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖలోను జరుగుతున్న విధివిధానాల గురించి సమాచారం పొందడం భారతీయుని ప్రధమ హక్కు. కావున ప్రతి ఒక్క భారతీయుడు ముఖ్యంగా విద్యార్థి దశ నుండే చట్టాల గురించి అవగాహన కలుగ చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో న్యాయవాది ప్రసాద్, సమాచార హక్కు చట్టం రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, రాష్ట్ర ఉప కార్యదర్శి జలపతి నాయుడు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు దౌలత్ భాష, కుప్పం నియోజకవర్గ అధ్యక్షులు రామచంద్రుడు, సామాజిక కార్యకర్త శివశంకర్, సంఘ సభ్యులు కళాశాల అధ్యాపకులు సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

Scanned with CamScanner

# సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం...

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నాడు రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం- 2005 పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా జింక లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించి భారతదేశంలో ప్రజా పాలన, ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె.వి. ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో చెడును నిర్మూలించడానికి మంచిని ప్రోత్సహించడానికి ఈ హక్కు చాలా అవసరమని తెలిపారు. ఈ సమాచార హక్కు చట్టంపై అవగాహనతో ప్రజలకు ప్రయోజనం చేకూరేలా చొరవ తీసుకునే బాధ్యత విద్యార్థుల తీసుకోవాలని రాజనీతి శాస్త్ర అధ్యాపకులు గుణశేఖర్ విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా ప్రముఖ సామాజిక కార్యకర్త శివశంకర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజలందరికీ చేరే విధంగా న్యాయవ్యవస్థలో, చట్టాల రూపకల్పనలో మార్పులు జరగాలని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు మరియు కుప్పం సమాచార హక్కు చట్టం సంఘం సభ్యులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ డా. జింక లక్ష్మీనారాయణ

సూర్య చిత్తూరు
Sun, 01 May 2022
epaper.suryaa.com/c/67763815

Scanned with CamScanner

# సమాచార హక్కు చట్టం గురించి తెలుసుకోండి అవినీతిని నిర్మూలించండి



**స్వర్ణ సాగరం, గుడుపల్లి:** గుడుపల్లి మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు శనివారం రోజు మధ్యాహ్నం సమాచార హక్కు చట్టం అవర్నెస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ అధ్యక్షతన సహకార చట్టం గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు అధ్యక్షుడు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సామాన్యుల చేతిలో ఉన్న బ్రహ్మాస్త్రమని తెలిపారు. ఈ చట్టంపై ప్రతి భారతీయుడు అవగాహన కలిగి ఉండాలని తద్వారా అవినీతి లేని సమ సమాజ నిర్మాణం జరుగుతుందని అన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖలోను జరుగుతున్న విధివిధానాల గురించి సమాచారం పొందడం భారతీయుని ప్రథమ హక్కు. కావున ప్రతి ఒక్క భారతీయుడు ముఖ్యంగా విద్యార్థి దశ నుండే చట్టాల గురించి అవగాహన కలుగ చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో న్యాయవాది ప్రసాద్, సమాచార హక్కు చట్టం రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, రాష్ట్ర ఉప కార్యదర్శి జలపతి నాయుడు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు దౌలత్ భాష, కుప్పం నియోజకవర్గ అధ్యక్షులు రామచంద్రుడు, సామాజిక కార్యకర్త శివశంకర్, సంఘ సభ్యులు కళాశాల అధ్యాపకులు సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

Scanned with CamScanner







************

Scanned with CamScanner